పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# సేవా రత్న అవార్డు అందుకున్న ఎంపీడీవో కే. బాపన్న దొర



**వై రామవరం, పెన్ పవర్, మార్చి 6:** వై రామవరం ఎంపీడీవో గా సేవలందిస్తున్న కే బాపన్న దొర ను సేవా రత్న అవార్డుతో హైదరాబాదులో సత్కరించడం జరిగిందని తెలిపారు.

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అతిధుల సమక్షంలో హైదరాబాదులో సేవారత్న అవార్డు అందుకున్నారని తెలిపారు. మండలంలో పలువురు అధికారులు అనధికారులు ఎంపీడీవో బాపన్న దొర ను అభినందించారు.

# ఈనెల 16 నుంచి ఏప్రియల్ 1 వరకు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు

- జిల్లాలో 138 కేంద్రాల్లో ఏర్పాట్లు
- కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 6 :** ఎస్ఎస్‌సి (10వ తరగతి) పబ్లిక్ పరీక్షలు 16-03-2026 నుండి 01-04-2026 వరకు జిల్లాలోని 138 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు.

ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఒకే సెషన్‌లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 24,538 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. రెగ్యులర్ అభ్యర్థులు 13,322 మంది, ప్రైవేట్ అభ్యర్థులు 11,216 మంది ఉన్నారన్నారు. అబ్బాయిలు 12,555 మంది, అమ్మాయిలు 11,983 మంది ఉన్నారని తెలిపారు.పరీక్షలను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి తగిన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్‌లకు 24 గంటల భద్రత, ప్రశ్నపత్రాల రవాణాకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తహసీల్దార్లను ఆదేశించామన్నారు.మున్సిపల్ , గ్రామపంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీరు, ఫర్నిచర్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, వైద్య శాఖ ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు కల్పించాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు.

**వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు**

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం వాట్సాప్ గవర్నెన్స్ సేవల ద్వారా హాల్ టికెట్లు పొందే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. 95523 00009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలన్నారు. తదుపరి "విద్యా సేవలు" ఎంపిక చేసి, ఎస్ఎస్సిహాల్టికెట్స్" పై క్లిక్ చేయాలి. అనంతరం విద్యార్థి అప్లికేషన్ నంబర్ , పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్‌లో పేరు, పుట్టిన తేదీ, ఫోటో, సంతకం వంటి వివరాలు సరిగా ఉన్నాయో లేదో విద్యార్థులు పరిశీలించుకోవాలన్నారు. ఏవైనా తేడాలు ఉంటే వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాలల లాగిన్ ద్వారా కూడా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

# మహిళా పోలీస్ అధికారులు, విద్యార్థినిలు వాకథన్ ర్యాలీ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 6 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాలు మేరకు, జిల్లా ఎస్పి శ్రీ డి నరసింహ కిషోర్ సూచనలతో మార్చి 8 వ తేదీన జరుపుకోనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మహిళా సాధికారికత వారోత్సవాలలో భాగంగా డి.ఎస్.పి( మహిళా పోలీస్ స్టేషన్) సుభద్రమ్మ, ఇన్స్పెక్టర్ (మహిళా పోలీస్ స్టేషన్) కే. మంగాదేవి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ నుంచి బయలుదేరి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, గోకవరం బస్టాండ్ మీదుగా దేవి చౌక్ వరకు మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది విమెన్ స్టూడెంట్స్ సంయుక్త వాకథన్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి మాట్లాడుతూ... మహిళల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కష్టపడి చదివి ప్రయోజకులు ఆయనప్పుడే సమాజంలో మహిళలకు ఆర్థిక స్వలంభనంతో గౌరవ మర్యాద లు దక్కుతాయని చైతన్య పరిచారు.మహిళల రక్షణకవచం "శక్తి" యాప్ అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన శక్తి యాప్ ప్రతి మహిళ తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శక్తీ బృందాలచే జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, రైల్వే స్టేషన్స్, పార్కులు, కళాశాలలు, దుకాణాలు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన న్నారు. ఈ అవగాహన ర్యాలీలో పెద్ద ఎత్తున మహిళ పోలీసు అధికారులు సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.









# వైభవంగా గాదరాడ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 6:** కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభావంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సొంత గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పూజా కార్యక్రమాల అనంతరం జాతర మహోత్సవాలలో ఏర్పాటు చేసిన గరగల నృత్యాలు,కోలాటం, బోనాల నృత్యాలు, శక్తి వేషాలు భక్తులను ఆకర్షించాయి. ఈ అమ్మవారి తీర్థానికి కోరుకున్న మండలంలో చుట్టుపక్కల గ్రామాలు ఈ జాతరలో పాల్గొనడానికి ఆసక్తి ఎక్కువ చూపుతారు. అమ్మవారి కోరుకుంటే వెంటనే కోరికలు తీరుతాయని చుట్టుపక్కల గ్రామ ప్రజల నమ్మకం.


ఈ జాతర మహోత్సవంలో కూటమి నాయకులతో పాటు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గుంటూరులో అగ్నివీర్ వాయు రిక్రూట్మెంట్ ర్యాలీ

- యువతీ యువకులు పాల్గొనాలి
- పోలవరం ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 6 :** పోలవరం జిల్లాకు చెందిన ఆసక్తిగల యువతీ యువకులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు రిక్రూట్మెంట్ ర్యాలీ2026లో పాల్గొనాలని పోలవరం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు.గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 9, 12, 15 తేదీలలో ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళా అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారని చెప్పారు. 12వ తేదీన పురుష అభ్యర్థులకు, 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.మహిళా అభ్యర్థులు 2 జూలై 2005 నుండి 2 జనవరి 2009 మధ్య జన్మించి ఉండాలని సూచించారు. పదో తరగతి మరియు అంతకన్నా పై చదువులు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు ఉండాలని, ఇంగ్లీష్‌లో కూడా 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.అభ్యర్థుల ఎత్తు కనీసం 152 సెంటీమీటర్లు ఉండాలని తెలిపారు. ర్యాలీకి హాజరయ్యే వారు విద్యా అర్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు లేదా డీజీ లాకర్ ద్వారా సర్టిఫికెట్లు, డొమిసైల్ సర్టిఫికెట్, ఎన్‌సీసీ సర్టిఫికెట్లు (ఉన్నట్లయితే), ఆధార్ కార్డు, ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవల తీసుకున్న 10 కలర్ పాస్‌పోర్ట్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్‌కు ఆరు కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులు ఉదయం 6 గంటలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ ర్యాలీకి ఎటువంటి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అవసరం లేదని, అభ్యర్థులు నేరుగా పేర్కొన్న తేదీలలో ర్యాలీకి హాజరు కావచ్చని పేర్కొన్నారు.అదనపు వివరాల కోసం క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ రిక్రూట్మెంట్‌కు సంబంధించిన సమాచారాన్ని యువతకు విస్తృతంగా తెలియజేయాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిని ఆదేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు.



# పోలీస్ స్టేషన్ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**గంగవరం, పెన్ పవర్, మార్చి 06:**గంగవరం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల మరియు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పోలవరం ఏఆర్ డీఎస్పీ బి. సీతారామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాలు, వాటి నివారణ చర్యలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళల రక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో జరిగే విధులు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, కేసుల నమోదు ప్రక్రియ వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమకు ఉన్న సందేహాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.




పోలీస్ స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకయ్య, ఆర్ఎస్ఐ లక్ష్మణ స్వామి, ఏఎస్ఐ మహర్షి, గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో మైత్రి వేడుకలు ప్రారంభం

ఆరు విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం



**రాజమహేంద్రవరం పెన్ పవర్ మార్చి 6**
విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను, సామర్థ్యాలను వెలుగులోకి తీయడానికి మైత్రి వేడుకలు దోహద పడతాయని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ ప్రో ఛాన్స్ లర్ శశి కిరణ్ అన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో మైత్రి వేడుకలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా శశి కిరణ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మైత్రి పేరుతో సాంస్కృతిక, కళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సినీ టీవీ కళాకారులను ఆహ్వానిస్తున్నామని వారి అనుభవాలను, అవకాశాలను ప్రతిభను విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇది ఇలా ఉండగా తమ యూనివర్సిటీ విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం ఆరు విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రో ఛాన్స్ లర్ కె విజయ్ కుమార్, అడ్మిన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మార్కింగ్ డైరెక్టర్ శైలేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి జనతా వారధి లో వికలాంగుల పించన్ల కోసం విజ్ఞాపనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చ్ 6:** ‘మీ సమస్యడ మా బాధ్యత‘ అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ‘జనతా వారధి‘ కార్యక్ర మాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమిరాధ పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో వికలాంగులు పింఛన్ల సమస్యలపై వినపత్రాలు వచ్చాయి.
ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జోనల్ ఇన్చార్జ్ బొమ్మల దత్తు, జిల్లా కన్వీనర్ శివరామరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, పార్టీ జోనల్ కో ఇన్చార్జ్ పడాల హత్తి రామ్, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్, మీనాక్షి, కాలేపు సత్య సాయిరాం, కొల్లాపూర్ శీను , జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తిన కు పౌర సన్మానం.

## మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బత్తిన





**గోకవరం పెన్ పవర్ మార్చి 06:**--ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణకు పౌర సన్మానం చేశారు. శుక్రవారం మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపాలెం లోని ఆర్ కన్వెన్షన్ హాల్ నందు మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షురాలు జి అర్చన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ఏనుముల రుక్మిణి, అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో
హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎనుముల రుక్మిణి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యస్. శాంతి బాయి, ప్రముఖ సిద్ధాంతి
తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి,న్యాయవాది టి. శోభ, ఎన్. టి. ఆర్. జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ జి అర్చన, ప్రముఖ గాయని యాంకర్ డాన్సర్ స్టేట్ బీకామ్. ఆర్డినేటర్ బి. ఉషారెడ్డి, కాకినాడ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె రాజమాణిక్యం,కోడి అబ్రహం, రాజమండ్రి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఎం ఎస్ ఎస్ కుమారి,హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పశ్చిమగోదావరి ప్రధాన కార్యదర్శి కె.జయమణి,తూర్పుగోదావరి ప్రధాన కార్యదర్శి బి.సువర్ణవేణి, పశ్చిమగోదావరి అధ్యక్షురాలు డి.చండీరాణి లాంటి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన సుమారు వందమంది మహిళలను సన్మానించారు. అనంతరం మానవ హక్కుల ఫౌండేషన్ మహిళా విభాగపు ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ ను మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణను మానవ హక్కుల ఫౌండేషన్ లో ఉన్న మహిళలంతా సాలువా కప్పి పూలమాల కిరీటం పెట్టి పౌర సన్మానం చేశారు.



# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఫిట్స్ రోగులకు ప్రత్యేక వైద్య శిబిరం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 06:**రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆవరణలో ఈ నెల 8వ తేదీ (ఆదివారం) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయనంద మహారాజ్ తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ (ఎం.డి., డి.ఎం., న్యూరో) మరియు వారి వైద్య బృందం ఫిట్స్ (మూర్ఛ) సంబంధిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే ఫిట్స్ బాధితులకు నాలుగు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.అదనంగా సామాన్య రోగులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు కూడా చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల రోగులు సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ పిలుపునిచ్చారు.

# డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మీ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 6**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మీ స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా కోలుకున్న వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ఈ ప్రక్రియలో న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని శ్రీలక్ష్మి తెలిపారు. అనంతరం మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్న కార్యదర్శి, వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే రోగులు త్వరగా కోలుకునే అవకాశముందని పేర్కొన్నారు.

# తెలుగు ఉద్యమ సాహిత్యంపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం





**పెన్ పవర్, ఉంగుటూరు మార్చి 06:**నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో “తెలుగు ఉద్యమ సాహిత్య గమనంగమ్యం” అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ సదస్సుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. రెడ్డియ్య అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషాసాహిత్య వికాసంలో ఉద్యమ సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. సమాజంలోని అన్యాయం, అసమానతలు, దోపిడీ, రాజకీయసామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల్లో చైతన్యం రగిలించడంలో ఉద్యమ సాహిత్యం కీలక పాత్ర పోషించిందన్నారు.
సదస్సు కన్వీనర్ డా. కొండ రవి మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలు, అవసరాన్ని వివరించారు. దేశవిదేశాల నుండి ప్రముఖ సాహిత్యవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనడం విశేషమన్నారు.
కీలక ఉపన్యాసం చేసిన బెంగుళూరు విద్యాలయ ఆచార్యులు కొలకూరి ఆశాజ్యోతి మాట్లాడుతూ తెలుగు ఉద్యమ సాహిత్యం ఆవిర్భావం, అభివృద్ధి, ప్రస్తుత స్థితి, భవిష్యత్ దిశ వంటి అంశాలను వివరించారు. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు తెలుగు ఉద్యమ సాహిత్యం సమాజ మార్పుకు ఎలా దోహదపడిందో వివరిస్తూ, స్వాతంత్ర్య ఉద్యమం, రైతుకార్మిక ఉద్యమాలు, దళితస్త్రీ విమోచన ఉద్యమాల ప్రభావం సాహిత్యంలో ఎలా ప్రతిఫలించిందో చర్చించారు.
జర్మనీలోని హెడల్బర్గ్ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా. తొట్టెంపూడి గణేష్ ఉద్యమ సాహిత్యంలో కవిత్వం, కథ, నవల, నాటకం వంటి విభిన్న ప్రక్రియల్లో వచ్చిన మార్పులను విశ్లేషించారు. సింగపూర్ సాహిత్య సంస్థ సభ్యురాలు మంగినపూడి రాధిక మాట్లాడుతూ ఆధునిక కాలంలో సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల కోసం సాగుతున్న ఉద్యమాలు సాహిత్యంలో ఎలా ప్రతిబింబిస్తున్నాయో వివరించారు.
ఈ సదస్సులో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు అధ్యాపకులు పాల్గొని మూడు సాంకేతిక సదస్సుల్లో పరిశోధన పత్రాలను సమర్పించారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు డా. సూళ్లూరుపేట, సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు పిల్లి ఏడుకొండలు, పాలకొల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు డా. బూసి వెంకటస్వామి తదితరులు తమ పరిశోధన పత్రాలను సమర్పించారు.
ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీడీసీ సభ్యులు కొనుపురాజు సీతారామాంజనేయరాజు, బొమ్మిడి అప్పారావు, ఆదిరెడ్డి సత్యనారాయణ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

